తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
గురువారం
6 నవంబర్ 2025




# గంగారం విలేజ్‌లో మళ్లీ అక్రమ నిర్మాణం

గంగారం విలేజ్‌లో అక్రమ బహుళ అంతస్తుల భవన నిర్మాణం మళ్లీ వేగంగా సాగుతోంది. జీహెచ్ఎంసీ అధికారులు పలు హెచ్చరికలు, తాఖీదులు జారీ చేసినా బిల్డర్ పట్టించుకోవడం లేదు. ఇప్పుడు కోర్టు నుంచి స్టేటస్‌కో ఉత్తర్వులు తెచ్చుకుని అంతర్గత పనులు శరవేగంగా చేస్తున్నాడు. స్థలం వివాదాస్పదం, అనుమతులు లేవు, 10 అడుగుల రోడ్డు కూడా లేదు. సెలవులను అడ్డుపెట్టుకుని పూర్తి చేయాలని కుట్ర. 'జనం కోసం' అధ్యక్షులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి డిమాండ్: తక్షణం కూల్చివేయాలి!

## సతమతమవుతున్నా జీహెచ్ఎంసీ అధికారులు

## స్టేటస్‌కో ఉత్తర్వులతో కొత్త ఎత్తుగడ

- వివాదాస్పద స్థలం... పూర్తి అక్రమ భవనం... కూల్చివేయాల్సిందే!
- 'జనం కోసం' సంస్థ అధ్యక్షులు కసిరెడ్డి తీవ్ర డిమాండ్



**శేరిలింగంపల్లి, నవంబర్ 05 (జనంసాక్షి) :**


ఓవైపు చందానగర్ అధికారులకు తీవ్ర తలనొప్పిగా మారి... స్థానికులకు మరింత సమస్యగా మారి వివాదాల సుడిగుండంలో చిక్కుకున్న హఫీజ్పేట్ డివిజన్ పరిధి గంగారం విలేజ్‌లో అక్రమంగా రూపుదిద్దు కుంటున్న భారీ బహులంతస్తుల భవనం అధికారుల ఆదేశాలమేరకు కొన్ని రోజులు ఆగినట్లు కనిపించినా తిరిగి మళ్లీ పునర్నిర్మాణానికి పూనుకుంది. అసలు ఆ భవనమే ఒక పెద్ద అక్రమమని, ఇప్పటికే మున్సిపల్ అధికారులు ఆ విషయంలో భవన నిర్మాణదారునికి పలు దఫాలు మొట్టికాయలు వేసినా అవేవీ తనకు పట్టవన్న చందంగా గతంలో గజనీ మహమ్మద్ భారతదేశంపై దండయాత్ర చేసిన తీరును తలపిస్తూ ఎట్టి పరిస్థితులలోనూ సదరు అక్రమాన్ని నిర్మించి తీరుతాననే పట్టుదలతో అతను ముందుకు సాగుతున్న తీరు గంగారం విలేజ్ వాసులను సైతం ముక్కుల వేలేసుకునేలా చేస్తుంది. పట్టుమని 10 ఫీట్ల రోడ్డు కూడా లేని ఇరుకైన సందు మాత్రమే అప్రోచ్ రోడ్ కావడంతో ఎట్టి పరిస్థితులలోనూ మున్సిపల్ అధికారులు దానికి అనుమతి ఇచ్చే ప్రసక్తే లేదు. ఆ విషయాన్ని పక్కన పెడితే మరోవైపు ఆ స్థలానికి నిజమైన హక్కుదారుల మేమంటూ ఇతరులు దానిని కోర్టుకు లాగడం గమనార్హం. కనీస ప్రమాణాలు సైతం లేని కారణంగా పలుసార్లు హెచ్చరించిన మున్సిపల్ అధికారులు ఇప్పటికే చందానగర్ సర్కిల్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ స్థాయిలో దానికి తాఖీదులు కూడా అందజేయడం, అయినా వినకపోవడంతో ఓ దశలో సదరు బిల్డర్ ను గట్టిగా హెచ్చరించడంతో తాత్కాలికంగా నిర్మాణపు పనులను నిలుపుదల చేయని చేయక తప్పని దుస్థితి.

**గంగారం విలేజ్‌లో మళ్లీ మొదలైన అక్రమం...**

మొదటి నుండి వివాదాస్పద భవన నిర్మాణదారునిగా కొనసాగుతున్న చందానగర్ సర్కిల్ హఫీజ్ పేట్ డివిజన్ గంగారం విలేజ్ ప్రాంత బిల్డర్ ఎన్ని అవాంతరాలు ఎదురైనా తాను అనుకున్నది నెరవేర్చి తీరాల్సిందేనని, ఇందుకోసం ఎవరినైనా లెక్కచేయని ధోరణి అతని నైజం అని చందానగర్ సర్కిల్ ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. దీనికి రూఢీగా పలు సందర్భాలలో ఆ భవన నిర్మాణదారుడు పలు అక్రమ వ్యవహారాలలో తల దూర్చి భవనాలను నిర్మించినట్లు స్థానికులు చెప్పుకోవడం గమనార్హం. స్టిల్ ప్లస్ ఐదు అంతస్తులతో నిర్మిస్తున్న భారీ భవనానికి కనీస ధ్రువపత్రాలు లేవని, ప్రాథమిక నిబంధనలు కూడా ఎక్కడ పాటించిన దాఖలాలు లేకపోగా దిక్కూమొక్కూ లేని చోట ఏకంగా 800 గజాల స్థలంలో 36 భాగాలుగా ఓ భారీ

➤లోపలి పేజిలో



## డ్రైవర్స్‌కు కండక్టర్‌కు పని భారాన్ని తగ్గించాలి

- బస్సు యాక్సిడెంట్‌లో మరణించిన కుటుంబాలకు 25 లక్షలు నష్టపరిహారం చెల్లించాలి
- కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి
- గాయలైనటువంటి వారికి మెరుగైన వైద్యం రాష్ట్ర ప్రభుత్వం అందించాలి
- వారికి 10 లక్షల వరకు నష్టపరిహారం చెల్లించాలి



➤లోపలి పేజిలో

## ఘనంగా కె.ఎం. పాండు 7వ వర్ధంతి

పాండు విగ్రహానికి నివాళులర్పించిన కుత్బుల్లాపూర్ నాయకులు

➤లోపలి పేజిలో




# రోడ్డు పాలవుతున్న మంచినీరు



**మల్కాజిగిరి,నవంబర్ 5(జనంసాక్షి):** మౌలాలి డివిజన్, ద్వారకామయి కాలనీ ప్రధాన రహదారిపై సుమారు రెండు నెలలుగా మంచినీరు వృథాగా రోడ్డుపై ప్రవహిస్తోంది. మంచి నీటి పైప్‌లైన్ లీకేజీ కారణంగా వేల లీటర్ల నీరు నిత్యం వృథా అవుతున్నా, సమస్య పరిష్కారానికి జలమండలి అధికారులు దృష్టి సారించడం లేదు. స్థానిక లైన్మెన్ ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో నిర్లక్ష్యం వహించడమే ప్రధాన కారణంగా తెలుస్తోంది.నీటి ప్రవాహం కారణంగా బీటీ రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది.రోడ్డుపై ఏర్పడిన గుంతలు, బురద వల్ల వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.? ప్రతిరోజు ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.తక్షణమే జలమండలి అధికారులు స్పందించి, నీటి లీకేజీని అరికట్టి, ప్రమాదాలను నివారించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

## ఉప్పల్ నెలలో 4 పిల్లర్ల నిర్మాణం పూర్తి: ఏఈ




**ఉప్పల్ నవంబర్ 05 (జనంసాక్షి):** వరంగల్ హైవే ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంలో వేగం పెరిగినట్లుగా ఏఈ నరేష్ తెలిపారు. నెల కాలంలో ఏకంగా నాలుగు పిల్లర్ల నిర్మాణం పూర్తయిందని వెల్లడించారు. మిగతా పిల్లర్లకు సంబంధించి ఫౌండేషన్ సాయిల్ తవ్వకం, బేస్ గ్రౌడింగ్ పనులు సైతం పూర్తయినట్లుగా పేర్కొన్నారు. రాబోయే నాలుగైదు నెలలు మొత్తం పిల్లర్ల నిర్మాణం జరుగుతుందని వివరించారు.

## జూబ్లీహిల్స్‌లో ఎగిరేది కాంగ్రెస్ జెండా



**ఉప్పల్ నవంబర్ 05 (జనంసాక్షి):** జూబ్లీ హిల్స్ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ని భారీ మెజారిటీ తో గెలిపించాలి ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా ఎర్రగడ్డ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కి మద్దతుగా, హస్తం గుర్తుకే ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ప్రచారంలో పాల్గొన్న డిప్యూటీ మేయర్ శ్రీలతా రెడ్డి,బొంతు శ్రీదేవితో కలిసి పాల్గొన్న ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి మరియు ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు.

## రేషన్ బియ్యం ఆధార్ ఉంటే సరిపోతుంది



**ఉప్పల్ నవంబర్ 05 (జనంసాక్షి):** ఉప్పల్ పరిధిలోని గణేశ్ నగర్, సెవెన్ హిల్స్ కాలనీ, బీరప్ప గడ్డ పౌరసరఫరాల దుకాణాలలో రేషన్ బియ్యం పంపిణీ కొనసాగుతోంది. నూతన కార్డుదారులకు సైతం అందజేస్తున్నారు. ఆధార్ కార్డు నంబర్ తీసుకుని రేషన్ దుకాణం వద్దకు వస్తే చెక్ చేస్తామని డీలర్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ నవంబర్ 15 వరకు రేషన్ సరుకులు తీసుకోవాలని సూచిస్తున్నారు.

# దత్తాత్రేయ స్వామి కరుణా కటాక్షాలతో సర్వం సుభిక్షంగా ఉండాలి





- అన్ని దానాల కన్నా అన్నసమర్పణగొప్పది
- మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్

**తాండూరు నవంబర్ 5(జనంసాక్షి):** దత్తాత్రేయునీ కరుణా కటాక్షాలతో సర్వం సుభిక్షంగా ఉండాలని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్ పేర్కొన్నారు .బుధవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా ఘూన్ గాపూర్ లోని త్రివేణి సంగమంలో (ఎల్ ,ఎఫ్ ,ఎల్ హెచ్ ,ఎం కోకట్ ప్రధానోపాధ్యాయురాలువర్త్యకిష్టమ్మ విటల్ నాయక్)దంపతులు నది స్నానం ఆచరించి దీపాలు వెలిగించారు.అనంతరం శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించు కున్నారు. ఆలయ ప్రధానార్చకులు వేదమంత్రో చ్చారణలతో ఆశీర్వదించి మరేన్నో ఉత్తమ పదవులు చేపట్టాలని మనసారా ఆశీర్వదించి తీర్థ ప్రసాదా లను అందజేస్తూ ఘనంగా సన్మానిం చారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తులకు వర్త్య విటల్ నాయక్ దంపతులు కలిసి అన్నసమర్పణ నిర్వహించారు .ఈ సందర్భ ంగా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్ మాట్లాడుతూ కార్తీక మాసంలోని ప్రతిరోజు ఓ పర్వదినమే అన్నారు. ఈ మాసంలో చేసిన పూజలు, దానధర్మాలు, పురాణ శ్రవణంతో జన్మజన్మల పాపాలు తొలగిపో తాయన్నారు.అటు హరికి, ఇటు హరుడికి మరోపక్కన వారిద్దరి తనయుడైన అయ్యప్పకు కూడా ఇష్టమైన మాసమిది. కార్తీక పౌర్ణమిని కౌశిక లేదా 'వైకుంఠ పౌర్ణమి అని కూడా అంటారు. ఆలయ ప్రాంగణంలో కార్తీకపౌర్ణమి పురష్క రించుకొని అన్నసమర్పణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. అన్నిదానా లకన్నా అన్నసమర్పణ గొప్పదన్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూప మన్నారు. ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని అలవర్చు కోవాలని సూచించారు. ప్రతి నెల పౌర్ణమి రోజు శ్రీ దత్తాత్రేయ స్వామిని దర్శించుకో వడం జరుగుతుందని వెల్ల డించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఆలయ పూజారులు భక్తులు, ఉన్నారు.



## కార్తీక పౌర్ణమి ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్న హయత్ నగర్, మనసురాబాద్ కార్పొరేటర్స్



**హయత్ నగర్, నవంబర్ 05 (జనంసాక్షి):** హయత్ నగర్‌లోని అయ్యప్ప దేవాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా నిర్వహించిన సత్యనారాయణ వ్రతం పూజా కార్యక్రమం, అయ్యప్ప మాలధారణ దీక్ష స్వాములకు బుధవారం నుండి మధ్యాహ్నం నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని, హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, మనసురాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి, హయత్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్, కళ్లెం రవీందర్ రెడ్డి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్తీక పౌర్ణమి పవిత్రమైన రోజు, అయ్యప్ప స్వామి భక్తులందరికీ వారు శుభాకాంక్షలు తెలిపారు. హయత్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్ ప్రత్యేకం గా వారి కుటుంబ సమేతంగా సత్యనారాయణ వ్రత పూజ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా భావిస్తున్నా మని వారు అన్నారు. మాలధారణ చేసిన స్వాములకు నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమం భక్తి, సేవా పరంపరకు నిదర్శనమని వారు అన్నారు. భక్తులందరూ అయ్యప్ప దీక్షను నిష్ఠతో పాటించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో హయత్ నగర్ స్థానికులు ప్రవీణ్ రెడ్డి, నక్క వెంకటేష్ గౌడ్, కళ్లెం శంకర్ రెడ్డి, చిన్నగొని రమేష్ గౌడ్, బీజేపీ నాయకులు, భక్తులు, పాల్గొన్నారు.



**బొంరాస్ పేట,నవంబర్ 5 (జనంసాక్షి):మండల పరిధిలోని ఏర్పుమళ్ళ గ్రామ శివారులోని కాకరవాని ప్రాజెక్టులో బుధవారం ప్రభుత్వం తరఫున అందజేసిన 1,91,000 ఉచిత చేప పిల్లలను వికారాబాద్ జిల్లా మత్స్య శాఖ అధికారి వెంకయ్య పంపిణీ చేశారు.అనంతరం చెరువులో వదిలారు.ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య కమిటీ అధ్యక్షుడు శ్రీధర్,గ్రామ అధ్యక్షుడు రాములు,ఉపాధ్యక్షుడు లక్ష్మయ్య,సభ్యులు శ్రీశైలం, వెంకటయ్య,లక్ష్మయ్య,నర్సింలు,యాదగిరి, వెంకట్ రాములు పాల్గొన్నారు.**

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని పరామర్శించిన భీమ్ భరత్



**చేవెళ్ల, నవంబర్ 05 (జనంసాక్షి):** చేవెళ్ల మిర్జా గూడ చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదం చాలా బాధాకరమని చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామేనా భీమ్ భరత్ అన్నారు. బుధవారం పట్నం మహేందర్ రెడ్డి వైద్య కళాశాలలో చికిత్స పొందుతున్న రోడ్డు ప్రమాద బాధితులను పరామర్శించి వారికి ధైర్యం చెప్తూ మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. క్షతగ్రాతులు త్వరగా కోలుకోవాలని ప్రమాదంలో గాయపడ్డ వారికి పండ్లు పంచుతూ ఆయా కుటుంబాలకు ఆభగవంతుడు మనోధైర్యాని ఇవ్వాలని కోరారు. బస్సు ప్రమాదంపై విచారణకు ఆదేశించిన తెలంగాణ ప్రభుత్వం మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్?గ్రేషియా, క్షతగాత్రులకు రూ.2 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించారన్నారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు పాల్గొన్న రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్, మొయినాబాద్ మండలం అధ్యక్షులు మానయ్య, చేవెళ్ళ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు సుశాంత్, మొయినాబాద్ వైస్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి, కేబుల్ రాజు, కరణ్, గణేష్, బిక్షపతి, నిరంజన్ గౌడ్, చిలుకూరు రాజు గారు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదలకు అండగా ప్రజా ప్రభుత్వం

### కాంగ్రెస్ పార్టీ నాయకులు రాములు యాదవ్

**మర్పల్లి నవంబర్ 5 (జనంసాక్షి):** పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని అభివృద్ధి దెయ్యంగా ప్రజా పాలన నడుస్తోందని కాంగ్రెస్ పార్టీ నాయకులు గూడెం రాములు యాదవ్, మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురేష్ యాదవ్ అన్నారు. మర్పల్లి మండల పరిధిలోని పట్లూర్ గ్రామానికి చెందిన ఆవుసలి గంగాధర్ అనారోగ్యంతో హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రిలో బాధపడుతున్నాడు. ఈ విషయాన్ని మండల పార్టీ నాయకుల ద్వారా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లారు. ప్రసాద్ కుమార్ మంచి మనసుతో వారి వైద్య ఖర్చుల నిమిత్తం 2 లక్షల ఎల్ఓసిని మంజూరు చేయించారు. మంజూరైన ఎల్ఓసిని బుధవారం మండల కేంద్రంలోని మార్కెట్ యాడ్ కార్యాలయ ఆవరణలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాచన్న, చాట్ల రాకేష్, రాజు, నందు, ప్రకాష్, సాయిబాబా, సలీంఖాన్ తదితరులు పాల్గొన్నారు.


# ప్రారంభమైన బుగ్గ రామలింగేశ్వర స్వామి జాతర

- రాబోయే రోజుల్లో  దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేస్తాం
- ప్రత్యేక పూజలు నిర్వహించిన
- ఇబ్రహీంపట్నంఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 5(జనంసాక్షి):** మంచాల మండలం ఆరుట్ల గ్రామ పరిధిలోని బుగ్గ రామలింగేశ్వరస్వా మి జాతర ఉత్సవాల సందర్భంగా బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాల యం వద్దకు చేరుకున్న ఇబ్రహీంప ట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి స్వాగతం పలికిన బుగ్గ రామలింగే శ్వర స్వామి దేవాలయం చైర్మన్ అ నంగళ్ళ యాదయ్య, దేవాదాయశాఖ ఈవో శ్రీనివాస్, మంచాల సహకార బ్యాంక్ చైర్మన్ వెదిరె హన్మంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఆరుట్ల గ్రామ శాఖ అ ధ్యక్షుడు రావుల భాష,బుగ్గరామ లింగేశ్వర స్వామి కి శివలింగానికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం 20 లక్షల నిధులతో ని ర్మించే గెస్ట్ హౌస్ కు శంకుస్థా పన మంచాల సహకార బ్యాంక్ చైర్మన్ తండ్రి వెదిరె హన్మంత్ రెడ్డి తండ్రి రామకృ ష్ణారెడ్డి జ్ఞాపకార్థం నిర్మించిన ప్రసాదాల విక్రయ కేంద్రాన్ని ప్రా రంభించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రం గారెడ్డి.అనంతరం ఎమ్మెల్యే మాట్లా డుతూ కొండల మధ్య నుంచి నీరు ప్రవహించి శివలింగాన్ని తాకుతూ బుగ్గ రామలింగేశ్వర స్వామిని తాకుతూ నీరు ప్రవహించడం చాలా అద్భుతంగా ఉంది అన్నారు.చుట్టూ కొండలు పచ్చని చెట్లు కొండల మధ్య నుంచి ప్రవహిస్తున్న నీరును చూస్తూ ఉంటే ఈ ప్రాం తం ఒక పర్యాట క కేంద్రంగా ఊటీ లాగా తలపి స్తుందని అన్నారు. రాబోయే రోజుల్లో ము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేసి బుగ్గ రామలింగేశ్వర స్వామిని ఎల్లప్పుడూ భక్తులు వచ్చి దర్శించుకునేలా ఆలయాన్ని తీర్చిదిద్దుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రె స్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఈసీ శేఖర్, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గురునాథ్ రెడ్డి,వైస్ చైర్మన్ మంకాల కరుణాకర్, మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరె హన్మంత్ రెడ్డి, ఉప్పరగూ డ సహకార సంఘం చైర్మన్ పాండు రంగారెడ్డి, మంచాల మండలం ఎం పీడీవో బాలశంకర్, ఇబ్రహీంపట్నం ఏసిపి కె పి వి రాజు, మంచాల సిఐ మధు, ఆరుట్ల గ్రామపం చాయతీ కార్యదర్శి వెంకటేష్, మాజీ జెడ్పిటిసి భూపతిగల్ల మహిపాల్ ,యాచారం మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు,మంచాల మాజీ ఎంపీ పీ గుండె మోని జయమ్మ మల్లేష్, మాజీ సర్పంచ్ లు కొంగ ర విష్ణువర్ధన్ రెడ్డి,జిలమోని సత్త య్య,చీమల జంగ య్య, శ్రీధర్ నాయక్, మంగ శ్రీనివాస్ నాయక్, రమాకా ంత్ రెడ్డి, మాజీ ఎంపిటీసీలు ఎద్మ నరేందర్ రెడ్డి, పల్నాటి జయనందం,కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు వింజమూరీ ప్రేమకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయ కులు మాధగోని జంగయ్యగౌడ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అ ధ్యక్షుడు వెదిరే సికిందర్ రెడ్డి, బుగ్గ రామలింగేశ్వర దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## చిలుకానగర్‌లో నకిలీ డాక్టర్ దందా




**ఉప్పల్ నవంబర్ 05 (జనంసాక్షి):** మల్కాజిగిరి ఎస్ఓటీ పోలీసులు చిలుకానగర్లో సింధు పాలీ క్లినిక్పై దాడి చేసి ఇద్దరిని అరెస్ట్ చేశారు. చింతకింది బాలసిద్ధులు హోమియో వైద్యుడు అయినప్పటికీ అలో పతి వైద్యం చేస్తుండగా, కిరణ్మయి రిజిస్ట్రేషన్ లేకుండా క్లినిక్ నడుపు తోంది. లైసెన్స్ లేకపోవడంతో మందులు సీజ్ చేశారు. బోడుప్పల్ ఘటన మరవకముందే చిలుకానగర్ కేసు వెలుగులోకి రావడం గమనార్హం.

## ఉప్పల్: కరెంటు సమస్య ఏర్పడిందా? కాల్ చేయండి

**ఉప్పల్ నవంబర్ 05 (జనంసాక్షి):** ఉప్పల్ పరిసర ప్రాంతాల్లో కరెం టు సమస్యలు ఏర్పడితే తమకు కాల్ చేయాలని హబ్సిగూడ టిజిఎస్ పిడిసిఎల్  అధికారులు తెలిపారు. 8712471617, రామంతపూర్ ఏ ఈ 8712471579, ఏ డి ఈ ఉప్పల్ 8712471568 నంబర్లకు కాల్ చేసి తెలియజేస్తే తగిన విధంగా చర్యలు తీసుకుంటారని పేర్కొ న్నారు. ఉప్పల్, రామంతపూర్, హబ్సిగూడ ప్రాంతాల వారందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడ్డ యువకుడు
### పోలీస్ స్టేషన్ ఎదుట ఆత్మహత్య



**మల్కాజిగిరి,నవంబర్ 5 (జనంసాక్షి):** డ్రింక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ యువకుడుకు షాయిగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎదు ట ఆత్మహత్య చేసుకున్న సంఘటన మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరా ల ప్రకారం, జవహర్ నగర్ ప్రాంతంలోని జమ్మిగడ్డ చౌరస్తాలో డ్రింక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులకు AP28Y 01789 దమ్మైగూడ కు చెందిన ఆటో డ్రైవర్ సింగిరెడ్డి మీన్ రెడ్డి (32) మద్యం సేవించి ట్రాఫిక్ పోలీసులకు పట్టుబడ్డాడు. మద్యం సేవించాడని ట్రాఫిక్ పోలీస్ లు అతను నడిపే ఆటోను మౌలాలిలోని కుషాయిగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. పోలీసులు వ్యవహరించిన తీరు పట్ల సింగిరెడ్డి మీన్ రెడ్డి కుషాయిగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ దగ్గరికి వచ్చి వాగ్వివాదానికి దిగాడు. మద్యం సేవించనీ వారు ఎవరైనా వచ్చి ఆటోను తీసుకొని వెళ్లాలని పోలీసులు చెప్పిన వినకుండా అతని వెంబడి తెచ్చుకున్న పెట్రోల్ ను తన శరీరంపై పోసుకొని నిప్పంటిం చుకున్నాడు. స్థానికులు గమనించి 108కు సమాచారం అందించి ఆటో డ్రైవర్ ను చికిత్స నిమిత్తం గాంధీ హాస్పిటల్ కు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెం దా డని పోలీసులు తెలిపారు. ఆటో డ్రైవర్ మద్యానికి బానిసై ఆర్థిక ఇబ్బందుల వలన ఆ టోను తెలిసిన వ్యక్తి దగ్గర నుంచి కిరాయికి తీసుకొని నడపడంతో ఓనరు ఆటో అడు గుతాడని భయపడి మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

## డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క పర్యటన

- కేడిపి జేఏసీ నాయకులను పరిగిలో అరెస్టు చేసి బొంరాస్ పేటకు తరలింపు



**బొంరాస్ పేట,నవంబర్ 5 (జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా పరిగి పర్యటనకు బుధవారం వచ్చిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కను కలిసి కొడంగల్ మండ లంలోని మెడికల్, వెటర్నరీ, సమీకృత గురుకుల భవనాలను దుద్యాలకు తరలించకుండా అక్కడే నిర్మించాలని కోరుతూ కొడంగల్ అభివృద్ధి పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడానికి వెళుతున్న వారిని ముందస్తుగా పరిగి పోలీసులు అరెస్టు చేసి బొంరాస్ పేట పోలీస్ స్టేషన్ కు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో కేడిపి జేఏసీ కో కన్వీనర్లు గంటి సురేష్ కుమార్,ఎర్రన్ పల్లి శ్రీనివాస్,మాసని వెంకటయ్య,రాథోడ్ సూర్యనాయక్ ఉన్నారు.

## కార్తీక పౌర్ణమి గుళ్లకు పోటెత్తిన భక్తులు



**ఉప్పల్ నవంబర్ 05 (జనంసాక్షి):** ఉప్పల్  కార్తీక పౌర్ణమి పండగ వేళ ఉప్పల్ పరిధిలోని వేంకటేశ్వరస్వామి టెంపుల్, ఆంజనేయస్వామి దేవాలయాలకు భక్తులు పోటెత్తారు. వేంకటేశ్వర స్వామి దేవాలయం లో ప్రత్యేక దర్శనం కోసం క్యూ లైన్లో నిలబడ్డారు. దేవాలయం ఎదుట దీపాలు వెలిగిస్తూ స్వామివారిని కోరికలు తీర్చాలని వేడుకుంటున్నారు. పండగ వేళ దేవాలయం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు, కార్య నిర్వహకులు తెలిపారు.

## చేవెళ్ల రోడ్డు ప్రమాద బాధితురాలిని పరామర్శించిన  ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**కాప్రా నవంబర్ (జనంసాక్షి) :** కాప్రా డివిజన్ పరిధిలోని సాయి బాబా నగర్ కి చెందిన తాడెం వెన్నెల తాండూర్ మైనార్టీ గురుకుల పాఠశాలలో ఉపాధ్యా యురాలిగా పనిచేస్తుంది.  రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఖానాపూర్ స్టేజి వద్ద ఆర్టీసీ బస్సు ప్రమాద ఘటనలో ఈమె గాయపడి జూబ్లీహిల్స్ అపోలో ఆస్పత్రి చికిత్స పొందుతున్న ఈమెను  బుధవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి  పరామర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అధికారులతో మాట్లాడి హాస్పిటల్ లో  అయ్యే ఖర్చు ప్రభుత్వం కట్టే విధంగా చేయడం జరిగింది.అలాగే ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన రహదారి భద్రతా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో  బిఆర్ఎస్  పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్, ప్రసాద్ గౌడ్, మధు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిలకంటి శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**యాచారం,నవంబర్ 5 (జనంసాక్షి):** యాచారం మండలం నంది వనపర్తి గ్రామంలో సిద్దేశ్వర ఆలయంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బిలకంటి శేఖర్ రెడ్డి జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు అభిమానులు ప్రత్యేక పూజలు నిర్వహి ంచడం జరిగింది అలాగే యాచారం మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు సిబ్బందికి పండ్ల పంపిణీ చేసి అలాగే వృద్ధాశ్రమంలో వృద్ధులకు భోజన సదుపాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొంగళ్ళ జోగి రెడ్డి, ముచ్చర్ల వెంకటరమణ, యంజాల అంజయ్య, బర్ల మల్లేష్, ముచ్చర్ల యాదగిరి,తెల్గమల్ల రవి, బండి అలెగ్జాండర్, జెనిగె వెంకటేష్, నూకం మహేందర్, పంది సుధాకర్ ,పంది మహేష్, మూలి విష్ణు,పెరుమండ్ల రమేష్, కాళ్ల గోవర్ధన్,యంజాల వినోద్,మూలి పవన్,నూకం సాయికుమార్,తదితరులు పాల్గొన్నారు.



## ట్రాఫిక్ ఉల్లంఘనల పై ఆర్జీఐ పోలీసుల కఠిన చర్యలు
### 33500 జరిమానా



**రాజేంద్రనగర్, నవంబర్ 5 (జనంసాక్షి):** ఆర్జీఐ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్.జి.ఐ శంషాబాద్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి. ప్రమోద్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన పత్రిక ప్రకటన ద్వారా వివరిస్తూ నవంబర్ 4న మొత్తం 14 కేసులను పరిష్కరించి, రూ.33,500 జరిమానా వసూలు చేశామని తెలిపారు. మద్యం సేవిం చి వాహనం నడిపిన 7గురు వ్యక్తులను రాజేంద్రనగర్ స్పెషల్ కోర్టుకు హాజరుపరచగా, వారిలో నలుగురికి 2 రోజుల సాధారణ కారాగార శిక్షతో పాటు రూ.2,500 జరిమానా, ఇద్దరికి ఒక రోజు సామాజిక సేవతో రూ.2,500 జరిమానా విధించారు. ఈ ఏడుగురి నుంచి మొత్తం రూ.18,500 జరిమానా వసూలైంది. అదేవిధంగా, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపిన ఏడుగురిపై రూ.10,500 జరిమానా, ఒక మైనర్ పై రూ.1,000 జరిమానా విధించారు. రహదారి భద్రత కోసం ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిం చాలని పౌరులకు సూచిస్తూ, ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై ఇలాం టి కఠిన చర్యలు కొనసాగుతాయని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ తెలిపారు.

## భూగర్భ డ్రైనేజ్ ట్రంక్ లైన్ మరమ్మతులను పూర్తిచేయండి

కళ్లెం నవ జీవన్ రెడ్డి



**హయత్ నగర్, నవంబర్ 05 (జనంసాక్షి):** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని పద్మావతి కాలనీలో జరుగుతున్న భూగర్భ డ్రైనేజ్ పైప్‌లైన్ మరమ్మతులను త్వరగా పూర్తి చేయాలని స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, జలమండలి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ తరచుగా భూగర్భ డ్రైనేజ్ ట్రంక్ లైన్, మ్యాన్‌హోల్స్ ధ్వంసం కావడం వలన హయత్ నగర్ డివిజన్ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు. వీలైనంత త్వరగా మరమ్మత్తు పనులను పూర్తి చేసి, భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలని వారు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జలమండలి డిప్యూటీ జనరల్ మేనేజర్ రాజ్ గోపాల్, మేనేజర్ వాహిని, సూపర్వైజర్ బాలునాయక్, కాలనీవాసులు, పాల్గొన్నారు.

## మణికొండలో ప్రజా భూముల రక్షణకు హైడ్రా కు కృతజ్ఞతలు




**రాజేంద్రనగర్, నవంబర్ 5 (జనంసాక్షి):** మణికొండ మున్సిపాలిటీలో హైడ్రా ప్రభుత్వ పార్కులు, నాలాలను ఆక్రమణల నుండి కాపాడినందుకు ఆల్ కాలనీ ఫెడరేషన్ అధ్యక్షుడు అర్వపల్లి వంశీ నాయకత్వంలో హైడ్రాకు కృతజ్ఞతలు తెలుపుతూ మర్రి చెట్టు జంక్షన్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సమాఖ్య సభ్యులతో కలిసి వంశీ, కమిషనర్ ఏ.వి. రంగనాథ్, ప్రత్యేక అధికారి రాజశేఖర్‌ల నేతృత్వాన్ని అభినందిస్తూ, హైడ్రా దాదాపు రూ.500 కోట్ల విలువైన భూమిని రక్షించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నివాసితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సంఘీగూడ చెరువు పొంగిపోవడంతో వాహనదారులకు హెచ్చరిక



**రాజేంద్రనగర్, నవంబర్ 5(జనంసాక్షి):** గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాల వల్ల సంఘీగూడ చెరువు పొంగిపోవడంతో ఓఆర్ఆర్ అండర్‌పాస్‌లో నీరు చేరి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ నేపథ్యంలో శంషాబాద్ ఏసీపీ పి. నాగభూషణం స్వయంగా అక్కడికి వెళ్లి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. వాహనదారులు జాగ్రత్తగా ఉండాలని సూచిస్తూ, పెద్ద గోల్కొండ టోల్ దిగి పీ-1 రోడ్డు వైపు కాకుండా తొండుపల్లి ఎగ్జిట్ ద్వారా ఎన్‌హెచ్-44 వైపు వెళ్లాలని, పరిసర గ్రామాల వారు ప్రత్యామ్నాయ మార్గాలు వినియోగించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రమోద్ కుమార్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్తీక పౌర్ణమి సందర్భంగా రామకృష్ణారెడ్డి దర్శనం

**మణికొండ నవంబర్ 5(జనంసాక్షి):** మణికొండ మున్సిపాలిటీలోని శ్రీరాం నగర్ బంగారు దేవాలయం లో శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి, శ్రీ వెంకటేశ్వర స్వామివారిని కార్తీక పౌర్ణమి సందర్భంగా మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ కె. రామకృష్ణారెడ్డి దర్శించుకున్నారు. భక్తజనులతో కలిసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ శ్రీరాములు, డైరెక్టర్ కుమార్, నాయకులు శ్రవణ్, గంగాధర్, మాలాద్రి నాయుడు పాల్గొన్నారు.



## ఉమ్మడి శామీర్ పేట్ మండలంలో ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

- విష్ణువు, శివాలయాలలో సామూహిక సత్య నారాయణ స్వామి వ్రతాలు



**శామీర్ పేట (జనంసాక్షి):** ఉమ్మడి మండలంలోని గ్రామాలలో కన్నుల పండువగ కార్తీక పౌర్ణమి వేడుకలను జరుపు కున్నారు. బుధవారం ఉమ్మడి శామీర్ పేట మండలంలోని తూముకుంట మున్సిపల్, అలియాబాద్ మునిసిపల్, మూడు చింతలపల్లి మున్సిపల్ లోని గ్రామాలలో భక్తులు పెద్ద ఎత్తున ఉదయం ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివాలయాలకు వెళ్లి స్వామివారికి అభిషేకాలు నిర్వహించి మొక్కలు తీర్చుకున్నారు. ఉమ్మడి మండలంలోని ఆయా గ్రామాలలోని ఆలయాలలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. మండల కేంద్రం శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రధాన అర్చకులు గడియారం మురళీధర్ శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి అభి షేకాలు నిర్వహించారు. గోత్రనామాలతో అర్చన చేశారు. అనంతరం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను ఆచరించారు. మధ్యాహ్నం స్వామివారికి అన్నాభిషేకం నిర్వహించి అన్న దానం చేపట్టారు. సాయంత్రం కార్తీకదీపంలు వెలిగించి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. శామీర్ పేటకు చెందిన భజన మండలి ఆధ్వర్యంలో భక్తి గీతాలు ఆలపించారు. తుంకుంట పరిధి లోని శ్రీ గాయత్రి మహా క్షేత్రంలో ఆలయ వ్యవ స్థాపకులు, శిష్యజెనోద్ధారక , వాక్ బ్రహ్మ డాక్టర్ ఎస్‌విఎల్‌ఎన్ మూర్తి ఆధ్వర్యంలో ఉమామహేశ్వర స్వామికి అభిషేకాలు నిర్వహించారు. రాత్రికి జ్వాలాతోరణం నిర్వహించి వేడుకలు జరుపు కున్నారు. ఆయా గ్రామాలలో నోములు, వ్రతాలు జరుపుకున్నారు.

## వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగించాలనీ జీవో 34 ను అమలు చేయాలి.. కె వెంకట్

### నవంబర్ 10న కలెక్టర్ కార్యాలయల ముందు ధర్నా పోస్టర్ ఆవిష్కరణ NV భాస్కర్ రావు భవన్



**కాప్రా, నవంబర్ (జనంసాక్షి) :** వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగించాలనీ జీవో 34 ను అమలు చేయాలని హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు కె వెంకట్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కే వెంకట్ మాట్లాడుతూ ఈనెల 10 న మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయల ముందు ధర్నా విజయవంతం చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం 34 ద్వారా మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు వికలాంగుల సంక్షేమ శాఖ మధ్య జిల్లాలో అందుబాటులో ఉన్న ఉద్యోగులను సర్దుబాటు చేసి వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగించాలని 2022 డిసెంబర్ 2వ తేదీన ఉత్తర్వులు ఇచ్చింది. ప్రభుత్వం జీవో ఇచ్చి 3 సంవత్సరాలు అవుతున్న అమలు కావడం లేదు. వికలాంగుల సంక్షేమం కోసం నిర్వహణ కోసం అసిస్టెంట్ డైరెక్టర్ ను జిల్లా స్థాయిలో తిరిగి నియమించాలని ప్రభుత్వం జీవో విడుదల చేసింది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 23 నెలలు అవుతున్న జీవో నెం 34 అమలు కోసం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం వేలాది ఉద్యోగాలను కొత్తగా నియమించడం జరిగింది. వారిలో నుండి వికలాంగుల సంక్షేమ శాఖకు అవసరమైన ఉద్యోగులను నియమించడానికి అవకాశం ఉన్న ప్రభుత్వం ప్రయత్నం చేయలేదు. వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగించాలని గత ప్రభుత్వం హయాంలో అనేక ఉద్యమాలు చేసి సాధించుకున్నాం. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జీవో నెం 34 ను అమలు చేయాలని నవంబర్ 10 నాడు మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయల ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారులి ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కె చంద్ర మోహన్, కార్యదర్శి కె.నాగలక్ష్మి,సుల్తాన్ రమేష్ మోజెస్,వెంకటేశ్వర్లు, వీరప్ప పాల్గొన్నారు.

## డాక్టరేట్ పొందిన లయన్ రెడ్డి శ్రీనివాస్ రావుకు ఘన సన్మానం



**కాప్రా నవంబర్ 05 (జనంసాక్షి) :** సామాజిక సేవలో విశేషమైన కృషి చేస్తున్న రెడ్డి శ్రీనివాస్ రావు కు మాలేసియా మాస్ట్రో గ్లోబల్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ను ప్రదానం చేసింది. సందర్భంగా ఎమ్మార్పీఎస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆధ్వర్యంలో వారి కార్యాలయంలో శాలువలు, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాతు బడుగుల హక్కుల కోసం పోరాటం, ఖమ్మం జిల్లాలోని ఒక మారుమూల గ్రామంలో మధ్యతరగతి వ్యవసాయ కుటుంబంలో జన్మించిన శ్రీనివాస్ రావు ఉన్నంత చదువుల కోసం హైదరాబాదుకు వచ్చి తొలి దశలో విద్యార్థి ఉద్యమాలలో చురుగ్గా పాల్గొన్నారని అనంతరం ఆయన దృష్టి సామాజిక సేవా కార్యక్రమాల వైపు మళ్లిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా సేవలందిస్తున్న లయన్స్ క్లబ్ లో చేరిన శ్రీనివాస్ రావు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున వైద్య శిబిరాలు, సహాయ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలిండి యా హ్యూమన్ రైట్స్ అసోసియేషన్లో కీలక పాత్ర పోషించి, దాదాపు 15 ఏళ్ల పాటు హైదరాబాద్ జంటనగారల అధ్యక్షులుగా పనిచేస్తూ, ఈ హోదాలో ఆయన బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడరు. ఆయన నిస్వార్థమైన సేవ, సమాజ అభివృద్ధికి చేసిన కృషికి గుర్తింపుగా మాస్ట్రో గ్లోబల్ యూనివర్సిటీ ఈ గౌరవ డాక్టరేట్ అందించడం అభినందనీయమన్నారు. సామాజిక సేవకు శ్రీనివాస్ రావు జీవితాన్ని అంకితం చేయడం ఎందరికో ఆదర్శనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తిప్పారపు లక్ష్మణ్ మాదిగ ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఇంచార్జి. కేశపాగ రామచందర్ మాదిగ ఎంఎస్ పి జిల్లా అధ్యక్షుడు. మనోహర్ ఎంజేఫ్ రాష్ట్ర నాయకులు,అంజి మాదిగ జిల్లా అధికార ప్రతినిధి ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియే షన్ రాష్ట్ర నాయకులు ఏళ్ళ సంతోష్, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇడపాక సురేష్ పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి 20 వేల ఆర్థిక సహాయం



**మర్పల్లి నవంబర్ 5(జనంసాక్షి):** కష్టకాలంలో ఆదుకునే వారు అసలైన స్నేహితులే అని నిరూపించారు. మండల కేంద్రానికి చెందిన కోనపురం మానయ్య అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. మా కుటుంబం ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. మృతి చెందిన మానయ్య కుమారుడికి తోటి స్నేహితులందరూ కలిసి తలా వంతుగా డబ్బులు పోగు చేసి 20 వేల రూపాయలను ఆ కుటుంబ సభ్యులకు అందజేశారు. స్నేహితుని కుటుంబానికి అండగా ఉండేందుకే తామందరం కలిసి ఆర్థిక సహాయం అందజేశామని దీంతో ఎంతో తృప్తిగా ఉందని స్నేహితులు పేర్కొన్నారు.

# డ్రైవర్స్‌కు కండక్టర్‌కు పని భారాన్ని తగ్గించాలి

- బస్సు యాక్సిడెంట్‌లో మరణించిన కుటుంబాలకు 25 లక్షలు నష్టపరిహారం చెల్లించాలి
- కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి
- గాయలైనటువంటి వారికి మెరుగైన వైద్యం రాష్ట్ర ప్రభుత్వం అందించాలి
- వారికి 10 లక్షల వరకు నష్టపరిహారం చెల్లించాలి



**తాండూరు నవంబర్ 5(జనంసాక్షి) :** చేవెళ్ల మీర్జాగూడ దగ్గర బస్సు యాక్సిడెంట్ లో మరణించిన వారి కుటుంబాలకు మరియు డ్రైవర్స్ కుటుంబానికి 25 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. టీజీ ఆర్టీసీ సిఐటియు తాండూర్ హైయర్ బస్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు కే శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం తాండూర్ బస్టాండ్ లో చేవెళ్ల మీర్జాగూడ బస్సు సంఘటన ప్రమాదంలో మరణించిన దస్తగిరికి నివాళులర్పించి దస్తగిరి డ్రైవర్స్ కు ప్రభుత్వం వారి కుటుంబానికి 25 లక్షల ఎక్స్గ్రేసియా చెల్లించాలని వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని సిఐటియు తాండూర్ హైయర్ బస్ డ్రైవర్స్ యూనియన్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడకుండా వెంటనే రోడ్లు బాగు చేయాలని చనిపోయిన కుటుంబాలకు 25 లక్షల నష్టపరిహారం చెల్లించాలని గాయపడినటువంటి వారికి మెరుగైన వైద్యం అందించాలని 10 లక్షల వరకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో రాష్ట్ర మంత్రులుగా ఈ ప్రాంతం నుంచి పరిపాలన చేసిన పాలకులు ఈ ప్రాంత రోడ్లన్నీ అభివృద్ధిని బాగు చేయకుండా తమ సొంత లాభాల కోసం పదవులను అనుభవించి కోట్ల రూపాయలు సంపాదించుకొని పదవులు అనుభవించి రోడ్లు సక్రమంగా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతూ నరకయాతన అనుభవిస్తున్న ఆర్టీసీ డ్రైవర్స్ ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అనేక యాక్సిడెంట్ ప్రమాదంలో ప్రజలు వారి కుటుంబాలని కోల్పోతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి సొంత జిల్లాలో రోడ్లు వెంటనే బాగు చేయాలని ఎంత సంఘటన జరగడానికి ప్రధాన కారణం పాలకుల యొక్క నిర్లక్ష్యం అని చెప్పి మందు పడ్డారు ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి తాండూర్ నుంచి హైదరాబాద్ వరకు రోడ్లు వెంటనే బాగు చేయాలని బస్సులో గాయపడినటువంటి కండక్టర్స్ ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు .పది లక్షల వరకు నష్టపరిహారం చెల్లించాలని మరణించిన కుటుంబాలకు 25 లక్షల వరకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ డ్రైవర్స్ కండక్టర్స్ పై పని భారాన్ని తగ్గించాలన్నారు. లేకపోతే పెద్ద ఎత్తున ఆర్టీసీ కార్మికుల సమస్యలపై పోరాడుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో తాండూర్ హైయర్ బస్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు అనంతరెడ్డి కార్యదర్శి ముక్కీమ్ డ్రైవర్స్ శేఖర్ రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## నడిరోడ్డుపై రౌడీ షీటర్‌పై మరో రౌడీషీటర్ హత్యాయత్నం

### సంఘటన స్థలానికి చేరుకున్న డిసిపి కోటిరెడ్డి




**కుత్బుల్లాపూర్ నవంబర్ 5 (జనం సాక్షి)**

నడిరోడ్డుపై ఓ రౌడీ షీటర్‌పై మరో రౌడీషీటర్ కత్తితో పొడిచి హత్య ప్రయత్నం చేసిన సంఘటన బుధవారం సాయంత్రం జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసులు మేడ్చల్ డిసిపి కోటిరెడ్డి, స్థానికులు తెలిపిన ప్రకారం ఇలా ఉన్నాయి. రోషన్ ( 26) బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్ గా ఉన్నాడు. హత్యాయత్నానికి ప్రయత్నించిన జగద్గిరిగుట్టకు చెందిన బాలశౌ రెడ్డి పై రౌడీ షీట్ ఉంది. ఆర్థిక లావాదేవీల విషయంపై విభేదాలు తలెత్తిన బాలశౌ రెడ్డి తన ఫ్రెండు మహమ్మద్ , మరో మిత్రునితో కలిసి నడిరోడ్డుపై రౌడీ షీటర్ రోషన్‌పై కత్తితో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడినట్లు తెలిపారు. వీరు అందరూ గంజాయి బ్యాచ్ గా పోలీసులు పేర్కొన్నారు. కేసు దర్యాప్తులో మరిన్ని విషయాలు బయటకు వస్తాయని డీసీపీ కోటిరెడ్డి పేర్కొన్నారు. తీవ్రంగా గాయపడిన రోషన్ ను చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న జగద్గిరిగుట్ట పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## అనాథ పిల్లలకు అండగా ఉంటా

### ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి కట్టిస్తా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



**యాలాల నవంబర్ 5 ( జనంసాక్షి ) :** చేవెళ్ల రోడ్డు ప్రమాదంలో యాలాల్ మండలం హాజీపూర్ గ్రామానికి చెందిన కురుగంట బందప్ప, కురుగంట లక్ష్మీ దంపతులు మృతి చెందడంతో బుధవారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించి, ప్రభుత్వం తరపున ప్రకటించిన రూ.7 లక్షల చొప్పున ఇద్దరికి గాను రూ.14 లక్షల విలువ గల చెక్కులు, లక్మి నారాయణ పూర్ గ్రామానికి చెందిన గుర్రాల అఖిలారెడ్డి మృతితో వారి తల్లి గుర్రాల అలవేలు మంగమ్మకు 7 లక్షల చెక్కును, పెర్కంపల్లి గ్రామానికి చెందిన సాయి ప్రియ, నందిని, తనుష ముగ్గురు ఒకే కుటుంబానికి చెందిన సోదరీమణులు మృతిచెందగా వారి తండ్రి ఎల్లయ్య గౌడు కు ముగ్గురికి గాను 21 ఒక్క లక్షల చెక్కును ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనాథలైన ఇద్దరు పిల్లలను చదివించే బాధ్యత నాదేనన్నారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి కట్టిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ సుధీర్ , సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ , ఆర్టీసి ఆర్ ఎం శ్రీలత , డిప్యూటీ ఆర్‌ఎం సరస్వతి, రెవిన్యూ, ఆర్టీసీ అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు ఉన్నారు.

## మరణంలోనూ ఆదర్శం..!



**మేడ్చల్ (జనంసాక్షి) :** మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని అత్వెల్లి గ్రామంలో గతవారం 44వ జాతీయ రహదారిపై ఆకస్మికంగా రోడ్డు ప్రమాదానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం రోజు నారెడ్డి భూపతి రెడ్డి మరణించారని మృతుని కుమారుడు నారెడ్డి నవాజ్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా నారెడ్డి నవాజ్ రెడ్డి మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదానికి గురైన తన తండ్రి భూపతి రెడ్డి మరణించిన అనంతరం అవయవాలు దానం చేసి తన తండ్రి మరణంలోనూ పదిమందికి ప్రాణం పోసి ఆదర్శంగా నిలిచారని తెలిపారు. 44వ జాతీయ రహదారి విస్తరణ పనులు సకాలంలో పూర్తికాకపోవడంతో తన తండ్రిలాగే చాలామంది ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోతున్నారని, ఇప్పటికైనా మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని రాజకీయ నాయకులు, ప్రతిపక్షాల నాయకులు, అధికారులు, పోలీసులు జాతీయ రహదారి పనులు సకాలంలో పూర్తయ్యేలా చూడాలని కోరారు.

## గంగారం విలేజ్‌లో మళ్లీ మొదలైన అక్రమ నిర్మాణం

భవనాన్ని జబర్దస్త్ గా కడుతున్నాడు అంటే ఆ వ్యక్తి ఆలోచనల సరేలే ఇట్లే అర్థమవుతుందని 'జనం కోసం' అనే స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి స్పష్టం చేస్తున్నారు. గత నెల రోజుల వివిధ ప్రసార మాధ్యమాలలో గంగారం విలేజ్ అక్రమ నిర్మాణం గురించి గట్టిగా వార్తా కథనాలు వెలువడడంతో శేరిలింగంపల్లి మున్సిపల్ అధికారులు సైతం ఒకింత ఘాటుగా స్పందించడంతో వెనక్కి తగ్గిన బిల్డర్ మళ్లీ వరుస సెలవుల నేపథ్యాన్ని పురస్కరించుకొని తన ఆలోచనలకు పదునుపెట్టి అక్రమ నిర్మాణానికి రెక్కలు తొడుగుతున్నాడు.

**ఈ దఫా కొత్తగా స్టేటస్కో ఉత్తర్వులను అడ్డుపెట్టుకొని...**

'చందమామ కథలలో విక్రమార్కరాజు – బేతాళ కథగా ఎన్నిసార్లు గంగారం విలేజ్ అక్రమ నిర్మాణం ఆ ప్రదిష్ట మూటగట్టుకున్నా... ఎంతమంది అసహ్యించుకున్నా... స్థానికులు ఈ అక్రమ నిర్మాణం గురించి చందానగర్ సర్కిల్ జిహెచ్ఎంసి అధికారులకు ఫిర్యాదుల మీద ఫిర్యాదులు అందజేస్తుండడంతో ఇక భరించలేని సదరు అధికారులు అక్రమ బిల్డర్ ను పిలిచి గట్టిగా వార్నింగ్ ఇవ్వడంతో పాటు మరో మారు ఇలాంటి దారుణాలకు పాల్పడితే తమదైన శైలిలో చర్యలు చేపట్టాల్సి ఉంటుందని గట్టిగా మొట్టికాయలు వేయడంతో ఉన్నదారులు మూసుకోపోగా వాళ్ళూ వీళ్ళూ ఇచ్చిన సలహా మేరకు ఈసారి కోర్టుమెట్లు ఎక్కి తప్పుడు ఆధారాలను సమర్పించి స్టేటస్‌కో ఉత్తర్వులను తెచ్చుకున్నాడని జనం కోసం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి 'జనంసాక్షి'కి వివరించారు. ఏ అనుమతులు లేని అక్రమ నిర్మాణానికి కోర్టు సైతం ఎలా స్టేటస్కో ఉత్తర్వులను వెలువరించిందో అర్థం కావట్లేదని, స్టేటస్కో అంటే మీనింగ్ తెలియని ఆ అక్రమ బిల్డర్ దానిని అడ్డం పెట్టుకొని అంతర్గత నిర్మాణం పనులను శరవేగంగా పూర్తి చేయడానికి శతవిధాల ప్రయత్నిస్తున్నాడని ఆయన దుయ్యబట్టారు. కార్తీక పౌర్ణమి సెలవు రోజును, మరో రెండు రోజుల్లో వచ్చే రెండవ శనివారము, ఆదివారాన్ని అవకాశంగా మలుచుకుని అక్రమ నిర్మాణాన్ని వీలైనంత త్వరగా పూర్తిచేసి తాను చేసిన తప్పును ఒప్పుగా లోకానికి చూపించుకొనే కుటిలయత్నం చేస్తున్నాడని కసిరెడ్డి దుయ్యబట్టారు. తక్షణమే మున్సిపల్ అధికారులు తమకున్న విచక్షణాధికారాలతో బిల్డింగును పూర్తిగా నేలమట్టం చేయాలని, ఇలాంటి అక్రమార్కులకు వారు గొడుగు పడతలే రన్న నిజాన్ని సమాజం గుర్తించాలంటే బిల్డింగ్ కూలడం ఒక్కటే మార్గమని కసిరెడ్డి స్పష్టం చేశారు.

## ఘనంగా కె.ఎం. పాండు 7వ వర్ధంతి

కుత్బుల్లాపూర్, నవంబర్ 5: చింతల్ ప్రధాన రహదారిలో కె.ఎం. పాండు మార్గ్‌లోని బాపూ ఘాట్ వద్ద దివంగత మాజీ మున్సిపల్ చైర్మన్ కె.ఎం. పాండు 7వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ తల్లిదండ్రులు, మాజీ కార్పొరేటర్ కె.ఎం. గౌరీష్‌లు పాండు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ, తన తండ్రి జీవితాంతం కుత్బుల్లాపూర్ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం అలమటించిన మహానుభావుడని, ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన చిరస్మరణీయ నాయకుడని గుర్తు చేశారు. ఇందిరా గాంధీ ప్రభుత్వ కాలంలో మున్సిపల్ చైర్మన్‌గా ఉండగా కేంద్రంతో సమైక్యత చేసి ఆసియా ఖండంలోనే అతిపెద్ద పారిశ్రామిక వాడ అయిన జీడిమెట్ల పారిశ్రామిక వాడా ఏర్పాటు చేసి అభివృద్ధి దిశగా మైలురాయి నాటిన ఘనత పాండుకు ఎప్పటికీ మరచిపోలేనిదని పేర్కొన్నారు. భవిష్యత్తు తరాలు మెరుగ్గా ఉండాలంటే అందరికీ విద్య అందించాలనే ఆశయంతో నిరుపేదల విద్య కోసం అనుంతం తపించిన ఆయన, ఆ దిశగా ఒకేషనల్ కాలేజీ ఏర్పాటు చేయించినట్లు తెలిపారు. నేడు కుత్బుల్లాపూర్‌లో ఎంతోమంది నాయకులు, ప్రజలు పాఠశాలల్లోనే విద్యాభ్యాసం చేసి ముందుకు సాగుతున్నారని, ఇదే పాండు వారసత్వమని ఆయన గొప్పగా చెప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రతినిధులు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు ముఖ్యంగా పాల్గొని పాండు ఆదర్శాలను గుర్తు చేసుకున్నారు.

## మిర్జాగూడ గేట్ రోడ్డు గాయపడిన వారిని పరామర్శించిన చేవెళ్ల కాంసెన్సీ ఇన్చార్జి భీమ్ భరత్

నవాబుపేట్ నవంబర్5( జనం సాక్షి) : చేవెళ్ల మండల పరిధిలోని మిర్జాగూడ గేటు వద్ద సోమవారం జరిగిన ఆర్టీసీ బస్సును టిప్పర్ ఢీ కొట్టిన సోమవారం జరిగిన సంఘటన నుచోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదం చాలా బాధాకరం ఈ రోజు పట్నం మహేందర్ రెడ్డి ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న ప్రమాద బాధితులను చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ పరామర్శించి వారికి ధైర్యం చెప్తూ ఆ రోజు అందుబాటులో లేక నేను రాలేకపోయాను అన్నారు మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. క్షతగ్రాతులు త్వరగా కోలుకోవాలని వారికి పండ్లు పంచుతూ ఆయా కుటుంబాల కు ఆభగవంతుడు మనోధైర్యాని ఇవ్వాలని కోరారు. బస్సు ప్రమాదంపై విచారణకు ఆదేశించిన తెలంగాణ ప్రభుత్వం.. మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియా.. క్షతగాత్రులకు రూ. 2 లక్షల ఆర్థిక సాయం.. ప్రకటించారన్నారు ఈ కార్యక్రమంలో వీరితో పాటుగా పాల్గొన్న రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్ మొయినాబాద్ మండలం అధ్యక్షులు మానయ్య , చేవెళ్ళ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు సుశాంత్ , మొయినాబాద్ వైస్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి, కేబుల్ రాజు, కరణ్, గణేష్, బిక్షపతి, నిరంజన్ గౌడ్ , చిలుకూరు రాజు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హెూమ్‌గార్డ్ మరణం: 50 లక్షలు, భార్యకు ఉద్యోగం డిమాండ్

**యాలాల్, నవంబర్ 5:** జిల్లా ఎస్పీ కార్యాలయంలో 18 ఏళ్లుగా హెూమ్‌గార్డ్‌గా పనిచేస్తున్న కౌకుంట్ల గ్రామానికి చెందిన చి.శ్రీనివాస్ మంగళవారం ఉదయం వాహనాలు కడిగే సమయంలో విద్యుత్ షాక్‌తో మరణించాడు. హెూమ్‌గార్డులకు పీఆర్‌సి, ఈఎస్ఐ, పీఎఫ్, ప్రమాద బీమా లేకపోవడం ఆక్షేపణీయమని, అధికారుల ఇళ్లలో వెట్టి చాకిరీ చేయించుకోవడం సరికాదని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య ఆవేదన వ్యక్తం చేశారు. మృతుడి కుటుంబానికి 50 లక్షల పరిహారం, భార్యకు ఉద్యోగం ఇవ్వాలని, హెూమ్ గార్డులకు పోలీసు కానిస్టేబుల్‌లతో సమాన జీతాలు, ప్రయోజనాలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మృతుడి భార్యకు ఇద్దరు చిన్న పిల్లలు (ఎల్‌కేజీ, ఫస్ట్ క్లాస్) ఉన్నారు.